క్లుప్తంగా

ముఖ్యమంత్రిని కలిసిన చీర్ల కిరణ్



సీఎంను సత్కరిస్తున్న కిరణ్

తిరుపతి(అలిపిరి): తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని శుక్రవారం టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు.. టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ కలిశారు. ఈ సందర్భంగా పీఆర్సీ ఆలస్యం అవుతున్నందున ఐఆర్‌ను ప్రకటించాలని... పెండింగ్‌లో ఉన్న డీఏను మంజూరు చేయాలని.. సీపీఎస్, జీపీఎస్ స్థానంలో పాత పెన్షన్ ప్రవేశపెట్టాలని విన్నవించారు. కాంట్రాక్టు ఉద్యోగులను జీవో నంబరు 114 ప్రకారం త్వరగా రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు. సీఎంను సత్కరించారు.

ఘనంగా మాతృ భాషా దినోత్సవం



వ్యాస రచన పోటీల్లో విద్యార్థినులు

తిరుపతి సిటీ : శ్రీపద్మావతీ మహిళా వర్సిటీలో శుక్రవారం తెలుగు అధ్యయన శాఖ, సెట్విస్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు మాతృ భాష పరిరక్షణలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన, తెలుగు భాషా సంస్కృతి అనే అంశంపై కవితల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు శాఖ ఇన్‌చార్జ్ డాక్టర్ వై.సుభాషిణి మాట్లాడుతూ మాతృభాషలో జ్ఞానాన్ని సంపాదించిన వ్యక్తి ఏ రంగంలోనైనా రాణించగలడని తెలిపారు. యువత మాతృభాష పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధ్యాపకులు డాక్టర్ యువశ్రీ, మాధవి, అనురాధ పాల్గొన్నారు.

సామాజిక సేవే లక్ష్యం

తిరుపతి సిటీ : సామాజిక సేవే లక్ష్యంగా ఎన్‌ఎస్ఎస్ వలంటీర్లు పనిచేయాలని కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యావతి పిలుపు నిచ్చారు. శుక్రవారం పద్మావతి మహిళా వర్సిటీలో ఎన్ఎస్ఎస్‌లో కొత్తగా చేరిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అంటే సేవ అని, ప్రతి విద్యార్థి సేవా దృక్ప థంతో వ్యవహరించాలని సూచించారు. విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, వాతావరణ కాలుష్య నివారణ, క్యాన్సర్, డయాబెటీస్, ఇతర ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకుని గ్రామీణ ప్రజల్లో చైతన్యం తేవాలని తెలిపారు. ప్రొఫెసర్ సువర్ణలతాదేవి, బి.కిషోరి, పద్మ, రుక్మిణి, హైమావతి, 9, 18, 20, 21 యూనిట్లకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు పాల్గొన్నారు.

వాహన సేవల్లో సిరులతల్లి చిద్విలాసం



గరుడ వాహన సేవలో హారతి

తిరుచానూరు(చంద్రగిరి): సూర్యజయంతి సందర్భంగా శుక్రవారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో రథ సప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం భానుని రేఖలు సూర్యప్రభ వాహనంలో కొలువైన అమ్మవారిపై ప్రసరించడాన్ని భక్తులు దర్శించుకుని ఆనందపరవశులయ్యారు. ఉదయం 7.15 గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమైన సేవల్లో అమ్మవారు మధ్యాహ్నం 2 గంటల వరకు హంస, అశ్వ, గరుడ, చిన్నశేష వాహనాలపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 3.30 నుంచి 4.30 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి అమ్మవారు చంద్రప్రభ, గజ వాహనంపై ఊరేగారు. అలాగే సూర్యనారాయణస్వామి ఆలయంలో ఉదయం 6 గంటలకు స్వామివారు అశ్వవాహనాన్ని అధిష్టించి భక్తులకు దర్శనమిచ్చారు.



మందుల పంపిణీ





అన్న ప్రసాదం అందజేత



మజ్జిగ పంపిణీ

మానవసేవే.. మాధవసేవ



తిరుమలలో రథసప్తమి ఒక్కరోజు బ్రహ్మోత్సవం ఇల వైకుంఠాన్ని తలపించింది. ఉదయం నుంచి రాత్రి వరకు గ్యాలరీల్లో వేచి ఉండి శ్రీవారి వాహన సేవలను తిలకించి అశేష భక్తులు పరవశించారు. టీటీడీ సకల ఏర్పాట్లు చేసి భక్తుల సేవలో తరించింది. తాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలను నిరంతరాయంగా అందజేసింది. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులు సైతం అందించింది. మానవసేవే మాధవసేవగా భక్తులు కూర్చున్న చోటు నుంచే కదలకుండా శ్రీవారి సేవకులు నిస్వార్థ సేవలు అందించారు. టీటీడీ ఏర్పాట్లపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

-తిరుపతి, అలిపిరి

జగనన్నతోనే ఆటో కార్మికుల అభ్యున్నతి



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

- ట్యాక్సీ డ్రైవర్ల ఖాతాల్లోకి డబ్బులు వేసిన ఏకైక నాయకుడు జగనన్న..
- మీ భవితకు బంగారు బాటలు కావాలంటే మరోసారి ఆదరించాలి
- 20 ఏళ్లలో సాధ్యం కాని అభివృద్ధి తిరుపతిలో..
- ఆత్మీయ సమావేశాల్లో డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : ఆటోలు, ట్యాక్సీలు నడుపుకుంటూ చాలిచాలని డబ్బులతో ఇల్లు గడవక అవస్థలు పడుతున్న డ్రైవర్ల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు వేసి, వారి కుటుంబాలను ఆదుకున్న ఏకైక నాయకుడు సీఎం జగనన్న మాత్రమేనని తిరుపతి డిప్యూటీ మేయర్, వైఎస్సార్ సీపీ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుపతి సింధూరి పార్క్ హోటల్లో ట్యాక్సీ యూనియన్ నాయకులు, ఎలైట్ క్లబ్ వద్ద కేబుల్ ఆపరేటర్లతో, డిమార్ట్ సమీపంలో అపార్ట్‌మెంట్ వాసులతో భూమన అభినయ్‌రెడ్డి ఆత్మీ సమావేశాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి ముంగిటకే చేరాయన్నారు. పథకాల ద్వారా రూ.3.40 లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వేసిన ఘనత జగనన్నదేనని తెలిపారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా తిరుపతిని ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఆదరిస్తే మీ భవితకు బంగారుబాటలు పడుతాయని తెలిపారు. నగర అభివృద్ధికి సీఎం జగనన్న చొరవతో డిప్యూటి మేయర్‌గా ఎంతో కృషి చేశానని తెలిపారు. ఇరవై ఏళ్లలో ఎవ్వరికీ సాధ్యం కాని అభివృద్ధిని చేసి చూపామన్నారు.

రాష్ట్రానికే ఆదర్శంగా..

తిరుపతి నగర అభివృద్ధి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపిస్తే దేశానికే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని అభినయ్‌రెడ్డి చెప్పారు. మాస్టర్‌ప్లాన్ రోడ్లు నిర్మించేటప్పుడు అనేక ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్నికల సమయంలో ఓట్లు పడవని పలువురు హెచ్చరించినా అభివృద్ధే లక్ష్యంగా తిరుపతి నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు స్పష్టం చేశారు. 22 మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంతో తిరుపతి నగరంలోని రహదారులు స్వర్ణధామంగా మారాయని సగర్వంగా చెప్పారు. 22ఎను రద్దు చేయించి 8వేల కుటుంబాల్లో వెలుగులు నింపామన్నారు. జగనన్న సహకారంతో 26 వేలమంది పేదలకు సొంతింటి కళ నెరవేర్చినట్లు చెప్పారు. ఇలాంటి పాలన మళ్లీ రావాలంటే జగనన్నను మళ్లీ సీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తిరుపతిని అభివృద్ధి చేశాకే ప్రజల వద్దకు ధైర్యంగా వచ్చి ఓట్లు అడుగుతున్నట్లు పేర్కొన్నారు.

ప్రత్యక్ష భగవానుడికి ప్రమాణం



సూర్యప్రభపై శ్రీగోవిందరాజస్వామి విహారం



సూర్యప్రభపై శ్రీకోదండరామస్వామి

తిరుపతి కల్చరల్: ఆధ్యాత్మిక తిరుపతి నగరంలోని పలు ఆలయాల్లో శుక్రవారం రథ సప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయంలో రథసప్తమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున 3 గంటలకు శ్రీచక్రత్తాళ్వార్‌ను ఊరేగింపుగా శ్రీకపిలేశ్వరస్వామి వారి ఆలయంలోని ఆళ్వారు తీర్థానికి వేంచేపు చేసి చక్రస్నానం నిర్వహించారు. అనంతరం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనంతో స్వామి వారి వాహన సేవలు ప్రారంభమయ్యాయి. వరుసగా సూర్యప్రభ, హంస, హనుమంత, పెద్దశేష, ముత్యపు పందిరి, సర్వభూపాల వాహనాలను అధిరోహించి స్వామివారు తిరుమాడ వీధుల్లో భక్తులను కటాక్షించారు. రాత్రి 7 నుంచి రాత్రి 8.30 గంటల వరకు విశేషమైన గరుడవాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు.

సూర్యప్రభపై శ్రీకోదండరాముని తేజసం

శ్రీకోదండరామస్వామి వారి ఆలయంలో రథసప్తమి వేడుకల్లో భాగంగా శుక్రవారం ఉదయం సూర్యప్రభ వాహనంపై ఊరేగుతూ స్వామివారు భక్తులను అనుగ్రహించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం 10 నుంచి 11 గంటల వరకు సూర్యప్రభవానంపై స్వామి వారు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించారు.

భావితరాలకు కళల సౌరభం





ఎల్లా వెంకటేశ్వరరావు, గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్‌కు సత్కారం



శ్రీరామ కథా సారం కూచిపూడి నృత్య ప్రదర్శన

తిరుపతి కల్చరల్: భారతీయ సమాజానికి ఆత్మ వంటి పురాతన సంస్కృతి, సంప్రదాయాలైన సంగీత, నృత్య కళలను విశ్వవ్యాప్తం చేసి, భవిష్యత్ తరాలకు అందించాలని టీటీడీ సీఈవో, ఎస్వీ సంగీత కళాశాల ప్రత్యేకాధికారి శేషశైలేంద్ర అన్నారు. ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాల ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో కళావైభవం పేరుతో చేపట్టిన మూడు రోజుల దక్షిణ భారత సంగీత, నృత్యోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా ముగిసింది. ప్రముఖ విద్యాంసులు పద్మశ్రీ ఎల్లా వెంకటేశ్వరావు, గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్, పసుపర్తి రామలింగ శాస్త్రిని ఘనంగా సన్మానించారు. వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు అద్భుత రీతిలో చేసిన శాస్త్రీయ నృత్యాభియ ప్రదర్శనలు, కళాకారుల సంగీత, నృత్య కళా వైభవం రంజింపజేసింది. టీటీడీ డీఈవో డాక్టర్ ఎం.భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఉమా ముద్దుబాల, కళాప్రియులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'రెప్కో' డిపాజిట్ మేళా

తిరుపతి(అలిపిరి): భారత ప్రభుత్వ సంస్థ అందిస్తున్న అవకాశంలో భాగంగా స్థానిక జీ కారు వీధిలోని రెప్కో బ్యాంకు శనివారం నుంచి వచ్చే నెల 31వ తేదీ వరకు ప్రత్యేక డిపాజిట్ల మేళా నిర్వహించనుందని బ్రాంచ్ చీఫ్ మేనేజర్ పి. తెన్నావన్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై అత్యధిక వడ్డీ అందిస్తామన్నారు. సీనియర్ సిటిజన్లకు 333 రోజులకు గాను 8.75 శాతం, ఇతరులకు 8.25 శాతం అందించనున్నట్లు తెలిపారు. ప్రత్యేకమైన మహిళా డిపాజిట్ స్కీమ్‌ను 18 నెలలకు 8.00 శాతం చొప్పున అందిస్తామన్నారు.18 సంవత్సరాలలోపు పిల్లలకు 8.50 శాతం వడ్డీ పొందవచ్చని తెలిపారు. వివరాలకు 0877-2258802, 94901 81510, 78239 78410 నంబర్లను సంప్రదించాలని కోరారు. గత 55 సంవత్సరాలుగా తమ బ్యాంకు డిపాజిట్ స్కీమ్‌ను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.

మార్కెట్‌లోకి పల్సర్ 150 డబుల్ డిస్క్



స్కూటర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ మురళీమోహన్ రావు, బ్యాంక్ మేనేజ వెంకట్

తిరుపతి కల్చరల్: ఎయిర్ బైపాస్ రోడ్డులోని ఎంజీబీ బజాజ్ షోరూం వారు అత్యంత సాంకేతికతతో కూడిన పల్సర్ 150 డబుల్ డిస్క్ స్కూటర్‌ను శుక్రవారం మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఎస్వీ యూని వర్సిటీ క్యాంపస్ సీఐ వి.మురళీమోహన్‌రావు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ కె.వెంకట్ అతిథులుగా హాజరై స్కూటర్‌ను ఆవిష్కరించారు. షోరూం జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పల్సర్ బ్రాండింగ్‌తో యువత భద్రత, అత్యంత సాంకేతికతతో స్కూటర్ పల్సర్ 150 డబుల్ డిస్క్ తయారు చేశారని తెలిపారు. బ్లూటూత్, కాలింగ్ ఫంక్షన్, 3 మేలేజ్ సెన్సార్, ఫుల్ డిజిటల్ స్పీడోమీటర్‌తో మార్కట్‌లోకి తీసుకు వచ్చినట్లు వివరించారు. కొత్త వాహనం విడుదల సందర్భంగా ఆఫర్స్‌ను కొనుగోలుదారులు అందిపుచ్చుకోవాలని కోరారు. తిరుపతి టూవీలర్ మెకానిక్స్ అసిసోయేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి మాట్లాడుతూ 150 సీసీలో ఫీచర్లు, సెన్సార్స్, భద్రతను కూడా దృష్టిలో పెట్టుకొని వాహనాన్ని డిజైన్ చేయడం హర్షనీయమని తెలిపారు.

రాయలసీమ ద్రోహి చంద్రబాబు

– మాజీ ఎంపీ డాక్టర్ చింతామోహన్



మాట్లాడుతున్న మాజీ ఎంపీ చింతామోహన్

తిరుపతి సిటీ: పద్నాలుగేళ్లు సీఎంగా వెలగబెట్టిన చంద్రబాబునాయుడు సొంత జిల్లాకు, రాయలసీమకు తీవ్రమైన ద్రోహం చేశారని మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ చింతామోహన్ ధ్వజమెత్తారు. శుక్రవారం తిరుపతిలోని ఎస్వీయూ పరిపాలన భవనం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ నీలం సంజీవరెడ్డి, చంద్రబాబు రాయలసీమను రాళ్లసీమగానే ఉంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోమారు సీఎంగా అవకాశం ఇవ్వమని చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టి మోసం చేసేందుకు సన్నద్ధం అవుతున్నారని, ఆయనను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం అంటూ ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీని చంద్రబాబు ఢిల్లీలో అమిత్‌షా ముందు తాకట్టు పెట్టారాని విమర్శించారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి



నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ

తిరుపతి తుడా: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం శ్రీకృష్ణదేవరాయలు జయంతిని నగర డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలోని డిప్యూటీ మేయర్ చాంబర్‌లో శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీకృష్ణదేవరాయలు పరిపాలన, భాషా పాండిత్యం, శ్రీవారిపై ఉన్న భక్తిని ముద్రనారాయణ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు బాలిశెట్టి కిషోర్, మద్దాలి శేఖర్, బెల్లం రమేష్, దొరై రాజు, దినేష్ రాయల్, పసుపులేటి సురేష్ రాయల్, మునిరాజా రాయల్, సోము రాయల్, నందగోపాల్, బుజ్జి రాయల్, ధన శేఖర్, వెంకటరమణ రాయల్ పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు శ్రీకృష్ణదేవరాయలు



విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష

తిరుపతి కల్చరల్: శ్రీకృష్ణదేవరాయల వారి జీవితం అందరికీ ఆదర్శనీయమని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. నగరంలోని లీలామహల్ కూడలిలో శుక్రవారం శ్రీకృష్ణదేవరాయల విగ్రహ పునఃప్రతిష్ట ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కరుణాకరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల పాలనను అద్భుతంగా సాగించారని, ఒకవైపు సంక్షేమం, మరో వైపు కళలు, సంస్కృతి, ఆచారాలు, భక్తి తదితరాలను మేళవించుకుని పాలన చేశారని కొనియాడారు. ఇరవై ఏళ్ల పాలనలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ఏడు సార్లు దర్శించుకుని రూ. వేలకోట్ల విలువైన ఆభరణాలు సమర్పించి, స్వామివారి కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప చక్రవర్తి అని తెలిపారు. మేయర్ డాక్టర్ శిరీష, డెప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు అనిల్ రాయల్, వరికుంట్ల నారాయణ, దూది కుమారి, మునిరామిరెడ్డి, పొన్నాల చంద్ర, పైడి సునీత, నాయకులు నీలం బాలాజీ, బెల్లం రమేష్, చిన్నముని, చందూ రాయల్, దొరైరాజ్, కొండ సత్య, బాలిశెట్టి కిషోర్, మద్దాలి శేఖర్, నందగోపా, దినేష్ రాయల్, ప్రవీణ్ రాయల్, డిష్ చంద్ర, సురేష్, విజయలక్ష్మి, గల్లా కవిత, నాదముని పాల్గొన్నారు.

చెవిరెడ్డి పెళ్లికానుక అందజేత



పెళ్లికానుకను అందజేస్తున్న పంచాయతీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ, నాయకులు

తిరుపతి మంగళం : చంద్రగిరి నియోజవర్గంలో నివాసం ఉంటూ వివాహం చేసుకునే నూతన వధూవరులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మెన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పెళ్లికానుక అందించడం ఆనవాయితీ. అందులో భాగంగా శుక్రవారం మంగళం రణధీర్ పురం పంచాయతీలో నివాసం ఉంటున్న లోకేశ్వరి అనే వధువుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మెన్ మోహిత్‌రెడ్డి పంపిన బంగారు తాళిబొట్టు, వెండిమెట్టెలు, పట్టువస్త్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, శుభాకాంక్షలతో కూడిన గ్రీటింగ్ కార్డును ఆ పంచాయతీ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ పీఎం.లక్ష్మీనారాయణ, పంచాయతీ అధ్యక్షుడు షేక్ రజాక్, ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, వార్డు సభ్యులు ఎన్.సతీష్, కయ్యాల భాస్కర్, ఏపీఆర్‌వో రెడ్డెప్ప అందజేశారు.

పంగులూరి సీతమ్మ ఆశయాలు కొనసాగిస్తాం



మాట్లాడుతున్న పాలక మండలి చైర్మన్ సత్యనారాయణశెట్టి

తిరుపతి కల్చరల్: పంగులూరి సీతమ్మ ఆస్తులన్నీ ఆర్యవైశ్య ధర్మసత్రానికి సంబంధించినవేనని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయమని శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయ పాలక మండలి చైర్మన్ పామిడి సత్యనారాయణశెట్టి, కార్యదర్శి దిండుకుర్తి నరసింహులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయం, ఆర్యవైశ్య ధర్మసత్రానికి అనుబంధంగా తన ఆస్తులను అప్పగిస్తూ పంగులూరి సీతమ్మ 1926లో వీలునామా రాసిందన్నారు. అయితే ఆమె వంశీయులు ఆ ఆస్తులు తమకే చెందుతాయని 1946లో కోర్టులో కేసు వేశారని, ఈ కేసు సుప్రీం కోర్టుకు చేరిందన్నారు. అత్యున్నత న్యాయస్థానం సమగ్ర పరిశీలనతో ఆస్తులన్నీ ఆర్యవైశ్య ధర్మసత్రానివేనని గురువారం వెల్లడించిందన్నారు. ఆస్తులను పరిరక్షించడంతోపాటు సీతమ్మ ఆశయాల మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పాలక మండలి ప్రతినిధులు మహేష్, వెంకటేష్ గుప్తా, శ్రీధర్, సుబ్బారావు, సభ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

పాకాల: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మారసాని విజయ్‌బాబు తెలిపారు. చెన్నై శంకర నేత్రాలయ, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ సహకారంతో కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిబిరానికి వచ్చే వారు తప్పని సరిగా ఆధార్‌కార్డును తీసుకుని రావాలన్నారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని చెన్నై ఆస్పత్రికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. వివరాలకు మారసాని విజయ్‌బాబును 8143337722లో సంప్రదించాలని కోరారు.

19న తిరుపతి రూరల్ మండల సమావేశం

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 19న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమేష్‌బాబు తెలిపారు. ఎంపీపీ వేముల యశోద అధ్యక్షతన ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

ఘనంగా మాతృ భాషా దినోత్సవం



వ్యాస రచన పోటీల్లో విద్యార్థినులు

తిరుపతి సిటీ : శ్రీపద్మావతీ మహిళా వర్సిటీలో శుక్రవారం తెలుగు అధ్యయన శాఖ, సెట్విన్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు మాతృ భాష పరిరక్షణలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన, తెలుగు భాషా సంస్కృతి అనే అంశంపై కవితల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు శాఖ ఇన్‌చార్జ్ డాక్టర్ వై.సుభాషిణి మాట్లాడుతూ మాతృభాషలో జ్ఞానాన్ని సంపాదించిన వ్యక్తి ఏ రంగంలోనైనా రాణించగలడని తెలిపారు. యువత మాతృభాష పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధ్యాపకులు డాక్టర్ యువశ్రీ, మాధవి, అనురాధ పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాంకు 39 అర్జీలు



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

పాకాల: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 39 అర్జీలు వచ్చినట్టు ఎంపీడీవో నాగేంద్రబాబు తెలిపారు. సమావేశంలో డీఎల్‌డీవో, జీఎస్‌డబ్ల్యూస్ సుశీలాదేవి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించినట్టు తెలిపారు. వాటిని ఆన్‌లైన్ చేసి అర్జీదారులకు రసీదులను అందజేసినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ వెంకటరమణ, ఆర్ అండ్ బీ డీఈఈ సత్యనారాయణ రెడ్డి, అధికారులు సూర్యనారాయణ, భాస్కర్ రెడ్డి, డాక్టర్లు పద్మావతి, హరిత, శ్రీధర్, రూపారాణి, మాధవి, కన్నయ్య, తహసీల్దార్ వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వాహన సేవల్లో సిరులతల్లి చిద్విలాసం









సూర్యప్రభ వాహనంపై భక్తులను అనుగ్రహిస్తున్న పద్మావతి అమ్మవారు, వాహన సేవలో పాల్గొన్న అధికారులు, హంస వాహనంపై సిరులతల్లి, అశ్వవాహనంపై అలిమేలు మంగ, గరుడ వాహనంపై నారాయణి అమ్మవారు, అమ్మవారికి హారతి ఇస్తున్న అర్చకులు

- సప్త వాహనాలపై కనువిందు చేసిన శ్రీవారి పట్టపురాణి

తిరుచానూరు(చంద్రగిరి): సూర్యజయంతి సందర్భంగా శుక్రవారం తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో రథ సప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం భానుని రేఖలు సూర్యప్రభ వాహనంలో కొలువైన అమ్మవారిపై ప్రసరించడాన్ని భక్తులు దర్శించుకుని ఆనందపరవశులయ్యారు. ఉదయం 7.15 గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమైన సేవల్లో అమ్మవారు మధ్యాహ్నం 2 గంటల వరకు హంస, అశ్వ, గరుడ, చిన్నశేష వాహనాలపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 3.30 నుంచి 4.30 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి అమ్మవారు చంద్రప్రభ, గజ వాహనంపై ఊరేగారు. అలాగే సూర్యనారాయణస్వామి ఆలయంలో ఉదయం 6 గంటలకు స్వామివారు అశ్వవాహనాన్ని అధిష్ఠించి



వాహన సేవను తిలకించేందుకు పోటెత్తిన భక్తులు

భక్తులకు దర్శనమిచ్చారు. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టు, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల బృందాల కోలాటాలు, చెక్కభజనలు, భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో వైభవంగా రథసప్తమి వేడుకలు

రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువు కట్ట సమీపంలో వెలసిన భవానీ జలకంఠేశ్వరస్వామి ఆలయం, రాయలచెరువు సమీపంలో ఉన్న శ్రీశక్తిపీఠం, సీరామాపురంలో ఉన్న విరూపాక్షమ్మ ఆలయం, పారకాల్వ సమీపంలోని శ్రీనవశక్తి పీఠంలో శుక్రవారం రథ సప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు.

తిరుచ్చిపై కల్యాణ వెంకన్న అభయం

చంద్రగిరి: సూర్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంలో మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన చేశారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఉదయం 6 నుంచి 7 గంటల వరకు బంగారు తిరుచ్చిపై కొలువుదీరి ఆలయ నాలుగు మాడ వీధుల్లో



బంగారు తిరుచ్చిపై అభయమిస్తున్న శ్రీవారు

విహరించారు. కార్యక్రమంలో ఆలయ స్పెషల్ డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెళ్లి కానుక పంపిణీ



మంగళం: పెళ్లికానుక అందజేస్తున్న లక్ష్మీనారాయణ, నాయకులు



శానంబట్లలో వరుడు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పెళ్లి కానుక అందజేస్తున్న నాయకులు

తిరుపతి మంగళం: చంద్రగిరి నియోజవర్గంలో నివాసం ఉంటూ వివాహం చేసుకునే నూతన వధూవరులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మెన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పెళ్లికానుక అందించడం ఆనవాయితీ. అందులో భాగంగా శుక్రవారం మంగళం రణధీర్‌పురం పంచాయతీలో నివాసం ఉంటున్న లోకేశ్వరి అనే వధువుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మెన్ మోహిత్‌రెడ్డి పంపిన బంగారు తాళిబొట్టు, వెండిమెట్టెలు, పట్టువస్త్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, శుభాకాంక్షలతో కూడిన గ్రీటింగ్ కార్డును ఆ పంచాయతీ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ పీఎం.లక్ష్మీనారాయణ, పంచాయతీ అధ్యక్షుడు షేక్ రజాక్, ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, వార్డు సభ్యుడు ఎస్.సతీష్, కయ్యాల భాస్కర్, ఏపీఆర్‌వో రెడ్డెప్ప తదితరులు అందజేశారు.

చంద్రగిరిలో..

చంద్రగిరి: మండలంలోని శానంబట్ల పంచాయతీకి చెందిన మణికంఠ, రమ్యకు వివాహం నిశ్చయమైంది. వారికి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, బాచికం, మహూర్తపు పట్టు వస్త్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, అమ్మవారి పసుపు–కుంకుమతో కూడిన పెళ్లి కానుక పంపించారు. వాటిని శుక్రవారం సర్పంచ్ యశోద, శంకర్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు పసల నాగరాజు అందజేశారు. కార్యక్రమంలో త్యాగరాజు, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి ఆలయానికి మైక్‌సెట్ వితరణ

పాకాల: దామలచెరువులో ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయానికి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మైక్‌సెట్‌ను వితరణ చేశారు. ఆలయం నిర్మించి 12 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం కుంభాభిషేకం చేశారు. పాకాల మండల పార్టీ ఇన్‌చార్జ్ పులి కేశవమూర్తిరెడ్డి చేతుల మీదుగా ఆలయానికి మైక్ సెట్‌ను వితరణ చేశారు. స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, కో–ఆప్షన్ సభ్యుడు ఖాజామస్తాన్, రహీం, సర్పంచ్ సునిత, వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, వినాయక, మహమ్మద్ పాల్గొన్నారు.



ఆలయానికి మైక్‌సెట్ వితరణ చేస్తున్న పులికేశవ మూర్తిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

సామాజిక సేవే లక్ష్యం కావాలి

తిరుపతి సిటీ: సామాజిక సేవే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పనిచేయాలని కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యావతి పిలుపు నిచ్చారు. శుక్రవారం పద్మావతి మహిళా వర్సిటీలో ఎన్ఎస్ఎస్‌లో కొత్తగా చేరిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అంటే సేవ అని, ప్రతి విద్యార్థి సేవా దృక్ప థంతో వ్యవహరించాలని సూచించారు. విద్య, ఆరో గ్యం, పరిశుభ్రత, వాతావరణ కాలుష్య నివారణ, క్యాన్సర్, డయాబెటీస్, ఇతర ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకుని గ్రామీణ ప్రజల్లో చైతన్యం తేవాలని తెలిపారు. ప్రొఫెసర్ సువర్ణలతాదేవి, బి.కిషోరి, పద్మ, రుక్మిణి, హైమావతి, 9, 18, 20, 21 యూనిట్లకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రత్యక్ష భగవానుడికి ప్రమాణం



సూర్యప్రభపై శ్రీకోదండరామస్వామి

తిరుపతి కల్చరల్: ఆధ్యాత్మిక తిరుపతి నగరంలోని పలు ఆలయాల్లో శుక్రవారం రథ సప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. శ్రీగోవిందరాజ స్వామి వారి ఆలయంలో రథసప్తమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున 3 గంటలకు శ్రీచక్రత్తాళ్వార్‌ను ఊరేగింపుగా శ్రీకపిలేశ్వరస్వామి వారి ఆలయంలోని ఆళ్వారు తీర్థానికి వేంచేపు చేసి చక్రస్నానం నిర్వహించారు. అనంతరం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనంతో స్వామి వారి వాహన సేవలు ప్రారంభమయ్యాయి. వరుసగా సూర్యప్రభ, హంస, హనుమంత, పెద్దశేష, ముత్యపు పందరి, సర్వభూపాల వాహనాలను అధిరోహించి స్వామివారు తిరుమాడ వీధుల్లో భక్తులను కటాక్షించారు. రాత్రి 7 నుంచి రాత్రి 8.30 గంటల వరకు విశేషమైన గరుడవాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు.

సూర్యప్రభపై శ్రీకోదండరాముని తేజసం

శ్రీకోదండరామస్వామి వారి ఆలయంలో రథసప్తమి వేడుకల్లో భాగంగా శుక్రవారం ఉదయం సూర్యప్రభ వాహనంపై ఊరేగుతూ స్వామివారు భక్తులను అనుగ్రహించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం 10 నుంచి 11 గంటల వరకు సూర్యప్రభవానంపై స్వామి వారు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించారు.

సెల్‌ఫోన్ వినియోగంపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

చంద్రగిరి: సెల్‌ఫోన్ ఎక్కువగా వినియోగించడం వల్ల పలు దుష్పరిణామాలు కలుగుతాయని తిరుపతిలోని పద్మావతమ్మ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తెలిపారు. వారు ఐదు రోజులుగా తొండవాడ పంచాయతీలో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహిస్తున్నారు. అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సెల్‌ఫోన్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి బీఆర్ లీలావతి మాట్లాడుతూ నేడు పిల్లలు సెల్‌ఫోన్‌ను అవసరం కంటే ఎక్కువగా వాడుతున్నారని తెలిపారు. దీంతో పెడదోవ పడుతూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. విద్యకు అవసరమైన సమాచారం కోసమే సెల్‌ఫోన్లను వాడాలని, అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లం దీపిక రెడ్డి, ఎంపీటీసీ నిరంజన్, సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళిరెడ్డి, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారిణి మునిరేఖ పాల్గొన్నారు.

నేటి నుంచి 'రెప్కో' డిపాజిట్ మేళా

తిరుపతి(అలిపిరి): భారత ప్రభుత్వ సంస్థ అందిస్తున్న అవకాశంలో భాగంగా స్థానిక జీ కారు వీధిలోని రెప్కో బ్యాంకు శనివారం నుంచి వచ్చే నెల 31 వరకు ప్రత్యేక డిపాజిట్ల మేళా నిర్వహించనుందని బ్రాంచ్ చీఫ్ మేనేజర్ పి. తెన్నావన్ వెల్లడించారు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై అత్యధిక వడ్డీ అందిస్తామన్నారు. సీనియర్ సిటిజన్లకు 333 రోజులకు గాను 8.75 శాతం, ఇతరులకు 8.25 శాతం ఇస్తామన్నారు. ప్రత్యేకమైన మహిళా డిపాజిట్ స్కీమ్‌ను 18 నెలలకు 8.00 శాతం చొప్పున అందిస్తామన్నారు. 18 సంవత్సరాలలోపు పిల్లలకు 8.50 శాతం వడ్డీ పొందవచ్చని తెలిపారు. వివరాలకు 0877–2258802, 94901 81510, 78239 78410 నంబర్లను సంప్రదించాలని కోరారు.

హెచ్‌ఐవీపై అవగాహన



పాటలతో హెచ్‌ఐవీపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

పాకాల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం కోర్ ఎన్‌జీవో ఆధ్వర్యంలో కళాజాత బృందం సభ్యులు హెచ్‌ఐవీపై అవగాహన కల్పించారు. సంస్థ ప్రతినిదులు మాట్లాడుతూ ఎయిడ్స్‌కు మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు. విచ్చలవిడి శృంగారం పలు అనర్థాలకు దారి తీస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీ డాక్టర్లు, ఎన్‌జీవో పీఎం సద్దాం, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు శ్రీకృష్ణదేవరాయలు

తిరుపతి కల్చరల్: శ్రీకృష్ణదేవరాయుల వారి జీవితం అందరికీ ఆదర్శనీయమని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. నగరంలోని లీలామహల్ కూడలిలో శుక్రవారం శ్రీకృష్ణదేవరాయుల విగ్రహ పునఃప్రతిష్ట ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కరుణాకరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయులు పాలనను అద్భుతంగా సాగించారని, ఒకవైపు సంక్షేమం, మరో వైపు కళలు, సంస్కృతి, ఆచారాలు, భక్తి తదితరాలను మేళవించుకుని పాలన చేశారని కొనియాడారు. ఇరవై ఏళ్ల పాలనలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ఏడు సార్లు దర్శించుకుని రూ. వేల కోట్ల విలువైన ఆభరణాలు సమర్పించి, స్వామివారి కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప చక్రవర్తి అని తెలిపారు. మేయర్ డాక్టర్ శిరీష, డెప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు అనిల్ రాయల్, వరికుంట్ల నారాయణ, దూది కుమారి, మునిరామిరెడ్డి, పొన్నాల చంద్ర, పైడి సునీత, నాయకులు నీలం బాలాజీ, బెల్లం రమేష్, చిన్నముని, చందూరాయల్, దొరైరాజ్, కొండ సత్య, బాలిశెట్టి కిషోర్, మద్దాలి శేఖర్, నందగోపా, దినేష్ రాయల్, ప్రవీణ్ రాయల్, డిష్ చంద్ర, సురేష్, విజయలక్ష్మి, గల్లా కవిత, నాదముని పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష



మందుల పంపిణీ



అన్న ప్రసాదం అందజేత



మజ్జిగ పంపిణీ



మానవసేవే.. మాధవసేవ

తిరుమలలో రథసప్తమి ఒక్కరోజు బ్రహ్మోత్సవం ఇల వైకుంఠాన్ని తలపించింది. ఉదయం నుంచి రాత్రి వరకు గ్యాలరీల్లో వేచి ఉండి శ్రీవారి వాహన సేవలను తిలకించి అశేష భక్తులు పరవశించారు. టీటీడీ సకల ఏర్పాట్లు చేసి భక్తుల సేవలో తరించింది. తాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలను నిరంతరాయంగా అందజేసింది. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులు సైతం అందించింది. మానవసేవే మాధవసేవగా భక్తులు కూర్చున్న చోటు నుంచే కదలకుండా శ్రీవారి సేవకులు నిస్వార్థ సేవలు అందించారు. టీటీడీ ఏర్పాట్లపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

-తిరుపతి, అలిపిరి

